# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



## తిరుపతి నెల్లూరు



శుక్రవారం 27 అక్టోబర్ 2023 పేజీలు : 6


## 29న పాక్షిక.. చంద్రగ్రహణం



▸ తిరుమల శ్రీవారి ఆలయం మూత

3

## జగనన్న పాలన... దేశానికే ఆదర్శం

- జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు గొప్పవరం
- జడ్పిటిసి సభ్యులు గుంట మడుగు రవీంద్ర రాజు
- మండల అధ్యక్షులు పొదార్తి హరినాథ్ రెడ్డి
- వజ్జవారిపాలెంలో దిగ్విజయంగా సాగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం
- వజ్జవారిపాలెంలో విస్తృతంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష'
- స్థానికంగానే స్పెషలిస్టు వైద్య సేవలు
- శిబిరాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన

2





## రావిపాడులో...

2

# తెల్లరాయి దొంగలు

### రాత్రయితే చాలు ఒకటే తవ్వకాలు



- కోట్ల రూపాయలు విలువ చేసే తెల్లా రాయిఎల్లలు దాటిస్తున్న అక్రమార్కులు
- అడవిలో రాత్రిపూట తవ్వకాలు 'అంతేగా'అంటున్న అధికారులు
- తెల్లరాయిని కొల్లగొడుతున్న దొంగలు
- విచ్చలవిడిగా తవ్వకాలు,అక్రమ రవాణా
- తెల్లరాయికి విదేశాల్లో డిమాండ్
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

తెల్ల' బంగారం అక్రమార్కులకు కాసులు కురిపిస్తోంది. సహజ వనరులను కొల్లగొట్టి కాసులు వెనకేసుకుంటున్న అక్రమార్కుల కన్ను ఇప్పుడు ఓజిలి మండలంలోని రావిపాడు లో లభ్యమయ్యే తెల్లరాయి (వైట్ స్టోన్)పై పడింది. రాత్రయితే చాలు గుట్టు చప్పుడు కాకుండా తెల్ల బంగారాన్ని రాత్రికి రాత్రి తరలించేస్తున్నారు.ఓజిలి మండలంలోని రావిపాడులో ఇప్పటివరకు ఇసుక ,మట్టి ,మాఫియాలు చెలరేగిన సందర్భాలు అనేకం ఉన్నాయి .ఈ క్రమంలోనే మరో నూతన మాఫియా ఇప్పుడు సెలరేగిపోతుంది విలువైన తెల్లరాయి ఎద్రైచ్చగా తరలిస్తూ మాఫియా దందా కొనసాగిస్తుంది ఓజిలి మండలం లోని రావిపాడు లో విలువైన తెల్ల రాయి రాత్రి ,పగలు అనే తేడా లేకుండా నిరంతరం అక్రమ రవాణా యదేచ్చగా కొనసాగుతుంది ఏ రాయి తరలించాలన్న గనుల శాఖ అనుమతి తప్పనిసరి రాయి తరలించే వ్యక్తులు ముందుగా ఖనిజశాఖ, జిల్లా కలెక్టర్ తదితరు ఉన్నతాధికారులకు అనుమతి కోసం దరఖాస్తు చేయాలి అనంతరం ఆ ప్రాంతం ఏ మండల పరిధిలో ఉంటే ఆ మండల రెవెన్యూ అధికారులు ఆ భూమిని పరిశీలించి రాయి తరలింపుకు అనుకూలమా లేదా అని ధ్రువీకరించాల్సి ఉంది . అయితే అక్కడ మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కోట్ల రూపాయలు విలువ చేసే తెల్ల రాయిని గుట్టు చప్పుడు కాకుండా రాత్రుల తరలిస్తున్నారు అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## నిజాన్ని గెలిపిద్దాం

3

- చంద్రబాబు ప్రజల మనిషి
- నారా భువనేశ్వరి
- వైకాపా బెదిరింపులకు భయపడేదే లేదు..!
- ఎన్ని కేసులు అయినా పెట్టండి.. ఎలాంటి విచారణనైనా చేసుకోండి
- సీఐడీకి నారా భువనేశ్వరి సవాల్..
- చంద్రబాబుపై కేసులు పెట్టడం తప్పు..
- అభివృద్ధిపై ప్రభుత్వానికి ధ్యాస లేదు



ప్రజాప్రశ్న
శుక్రవారం 27 అక్టోబర్ 2023


# రావిపాడులో.. తెల్లరాయి దొంగలు



**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలంలోని రావిపాడు లో తెల్లరాయి దొంగలు రెచ్చిపోతున్నారు. అటవీ, ప్రభుత్వ భూములను సైతం వదలకుండా కనిపించిన చోటల్లా జెసిపిలతో,ఎక్స్కవేటర్‌తో అక్రమంగా తవ్వకాలు చేసి లక్షలు ఆర్జిస్తున్నారు.రాత్రయితే చాలు తెల్లరాయి దొంగలు అడవిలో చొరబడుతున్నారు.. అక్రమార్కుల అండదండలు పుష్కలంగా ఉండడంతో ఎల్లలు దాటిస్తున్నారు. అటవీ, ప్రభుత్వ భూములను సైతం వదలకుండా కనిపించిన చోటల్లా జెసిపి, హిటాచీలు, ఎక్స్కవేటర్‌తో అక్రమంగా తవ్వకాలు చేసి లక్షలు ఆర్జిస్తున్నారు. అక్రమార్కులకు నేతలఅండదండలు ఉండడంతో అటవీ, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. దీంతో వైట్‌క్వార్జ్ (తెల్లరాయి) వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. తెల్ల ఖనిజాన్ని లారీల్లో, ఇతర వాహనాల్లో ఎల్లలు దాటిస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీగా గండికొడుతున్నారు. దీనివెనుక రాజకీయ నాయకుల ఒత్తిళ్లు ఉన్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓజిలి మండలం లోని రావిపాడు లో రాత్రి అయితే చాలు కొంతమంది అక్రమార్కులు గుట్టుచప్పుడు కాకుండా కోట్ల రూపాయల విలువచేసే తెల్ల రాయిని రాత్రికి రాత్రి లారీల్లో కోట్ల రూపాయలు విలువచేసే తెల్ల రాయిని దాటేస్తున్నారు .తెల్లరాయి కనుమరుగైనా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఎవరైనా గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేస్తే 'చర్యలు తీసుకుంటాం' అని ఎపుడూ చెప్పే మాటే చెప్పి 'అంతేగా అంతేగా' అంటూ తలూపుతున్నారు అని ఆరోపణలు ఉన్నాయి.

## తెల్లరాయికి విదేశాల్లో డిమాండ్

మండలంలోని ఇనుగుంట, రావిపాడు, లింగారెడ్డిపల్లి,గ్రామాల పరిధిలోని అడవిలో తెల్లరాయి నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. దీంతో ఆయా ప్రాంతాలపై కన్నేసిన అక్రమార్కులు రాత్రివేళల్లో జెసిపి లు, హిటాచీలు ఎక్స్కవేటర్‌తో విచ్చలవిడిగా ఖనిజాన్ని తవ్వితీస్తున్నారు. ఈ ప్రాంతాల్లో లభ్యమవుతున్న తెల్లరాయి నాణ్యతలో నెంబర్‌వన్‌గా ఉండటంతో విదేశాల్లో డిమాండ్‌తోపాటు మంచి ధర పలుకుతోంది. అడవిలో లభ్యమయ్యే ఈ తెల్లరాయికి మంచి ధర ఉంటుంది. సాధారణ రాయి అయితే టన్ను రూ.30వేలు. మొదటి శ్రేణి రాయి టన్ను రూ.50వేలు. ఇది ఒక టిప్పర్‌కి రూ.30లక్షలు పలుకుతోంది. తెల్లరాయితో గాజు గ్లాసులు, గిన్నెలు తయారు చేస్తారు. ఇంకా రాయిని చిన్న చిన్న గుండ్రని రాళ్లుగా కత్తిరించి, నివాసాల్లోని పూలు, చెట్ల కుండీల్లో, అక్వేరియంలో ఉంచుతారు.. ఈ నేపథ్యంలో రావిపాడు, ఇనుగుంట ,లింగారెడ్డిపల్లి గ్రామాల్లో తాజాగా కొంతమంది అక్రమార్కులు తెల్లరాయిని తరలిస్తూ తమకు అండదండలు ఉన్నాయంటూ అధికారులను బెదిరిస్తూ, అడవుల్లో యథేచ్ఛగా అక్రమంగా తవ్వకాలు సాగిస్తున్నారు.



## ప్రభుత్వ ఆదాయానికి గండి

క్వారీని నిర్వహించాలంటే ముందుగా మైనింగ్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత తహసీల్దార్ ద్వారా ఎన్‌వోసీ తీసుకోవాలి. మైనింగ్ అధికారుల నుంచి అనుమతి లభించాక క్వారీ పనులు చేపట్టాలి. భూమి నుంచి వెలికి తీసిన రాయికి టన్నేజీ ప్రకారం విలువకట్టి ప్రభుత్వానికి రుసుం చెల్లించాలి. కానీ ఎలాంటి అనుమతులూ లేకుండానే అక్రమంగా ఇక్కడ తెల్లరాయిని తవ్వుతున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న క్వారీల అనుమతి పత్రాలతో అక్రమంగా తరలిస్తున్నారు. తద్వారా ప్రభుత్వానికి రావలసిన కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. అటవీ భూముల్లో యంత్రాల ద్వారా బావి ఆకారంలో గోతులు తీసి అందులో నుంచి రాయిని వెలికి తీస్తున్నారు. అనంతరం రోజువారీ కూలీల ద్వారా అవసరమైన మేరకు రాయిని సైజులుగా కొట్టిస్తున్నారు. దాన్ని రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా లారీలకు లోడ్ చేయించి చెన్నైకి తరలిస్తున్నారు. అక్కడి వ్యాపారులు వాటిని విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు సమాచారం.

# జగనన్న పాలన దేశానికే ఆదర్శం



**ఇనుగుంట పంచాయతీ పరిధిలోని వజ్జావరిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. వివిధ రంగాల్లో నిపుణులైన వైద్యులు శిబిరాలకు వచ్చి అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నారు. వైద్య పరీక్షలతో పాటుగా ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ అవగాహన కల్పిస్తు న్నారు. గతంలో తాము పొందిన వైద్య సేవల రిపోర్టులను చూపి మెరుగైన వైద్య సహా యాన్ని పొందుతున్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు ప్రభుత్వం ముందుకు సాగుతోంది. జగనన్న ఆరోగ్య సురక్షతో స్పెషలిస్టు వైద్య సేవలను ప్రజల చెంతకే వెళ్లి అందించేలా చర్యలు తీసుకుంది. వైద్య పరీక్షలతో పాటుగా నాణ్యమైన మందులు, కార్పొ రేటు తీసిపోని విధంగా వైద్య పరీక్షలు చేయిస్తోం ది. దీనికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నిపుణులైన వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ చర్యలతో ఆరోగ్యంపై ధీమా ఏర్పడుతుందనిప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారుశిబిరాల నిర్వహ ణలో రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అన్ని వసతులను కల్పించి వైద్య సేవలు మెరుగ్గా, నాణ్యతాయుతంగా అంది స్తుండటంతో ఇనుగుంట పంచాయతీ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.**

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** జగనన్న పాలన దేశానికే ఆదర్శమని జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు, మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ పేర్కొన్నారు. గురువారం ఓజిలి మండలంలోని ఇనుగుంట పంచాయతీ పరిధిలోని వజ్జావరిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎంపీడీవో రజనీకాంత్ అధ్యక్షతన సర్పంచ్ కొణిదల. విజయమ్మ, వైకాపా యువ నాయకులు కాటూరు ఫణీంద్ర రెడ్డి, ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్యస ంరక్ష కార్యక్రమాన్ని దిగ్విజయంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు, మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, తాసిల్దార్ శివరామ సుబ్బయ్య, ఎంపీడీవో రజనీకాంత్, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి .మధుసూదన్ రెడ్డి.పాల్గొన్నారు.అనంతరం వారు హాస్పిటల్‌న పరిశీలించి హాస్పిటల్లో సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, వైద్యం సకాలంలో అందించాలని అక్కడ వైద్యులకు తెలియజేశారు. ఆనంతరం వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.అనారోగ్యంతో బాధపడే వారికి కావాల్సిన పరీక్షలు, మందులు అందించడంతో పాటు ఆపరేషన్లు చేయాల్సి వస్తే అందుకు తగిన సహకారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా ఇటువంటి కార్యక్రమం జరగడం లేదని ఒక ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతుందన్నారు.రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ సంపూర్ణ వైద్యసేవలందించాలన్న దృఢసంకల్పంతో సీఎం జగన్మోహ న్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు శ్రీకారం చుట్టారని వివరించారు. ఇప్పటికే ఈ శిబిరాలను ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకుంటున్నారని కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలందిస్తున్నందునే జగనన్న ఈ మహోత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతోందని చెప్పారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పాత పేషెంట్ల విషయంలో వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చికిత్స అనంతరం వీరు వాడాల్సిన మందులు ఎంత ఖరీదైనా సరే వారికి అందించాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొణిదల విజయమ్మ, జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు,మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి,ఎంపీడీవో రజనీకాంత్, తాసిల్దార్ శివరామ సుబ్బయ్య, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ భాషా , వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కాటూరు ఫణీంద్ర రెడ్డి, వేణు రెడ్డి, ఉప సర్పంచ్ .వైకాపా సీనియర్ నాయకులుసుకుమార్ రాజు, అజమతుల్లా,మురళి, నాగరాజు, వైద్యులు. మాధవ్, రమేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







ప్రజాప్రశ్న శుక్రవారం 27 అక్టోబర్ 2023



# శ్రీకాళహస్తి సన్నిధానంలో హైకోర్టు జడ్జి ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీ శ్వర స్వామి దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి శేష సాయి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని ఆలయ కార్య నిర్వహణ అధికారి కే.వీ సాగర్ బాబు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసన్నాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర సామి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించారు. ఈ కార్యక్రమంలో 12 అడిషనల్ డిస్టిక్ జడ్జ్ శ్రీనివాసులు నాయక్, సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, ఆలయ ఏఈవో సతీష్ మాలిక్‌లి టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ పి.ఆర్.ఓ కిషోర్ రెడ్డి ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## 29న పాక్షిక చంద్రగ్రహణం..

**తిరుమల శ్రీవారి ఆలయం మూత**

**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** అక్టోబర్ 29న తెల్లవారుజామున 1:05 నుంచి 2:22 గంటల మధ్య పాక్షిక చంద్రగ్రహణం కారణంగా అక్టోబర్ 28 రాత్రి 7.05 గంటలకు తిరుమల శ్రీవారి ఆలయాన్ని మూసివేయనున్నట్లు టిటిడి అధికారులు పేర్కొన్నారు. తిరిగి 29 తెల్లవారుజామున 3:15 గంటలకు ఏకాంత శుద్ధి, సుప్రభాత సేవ నిర్వహించి ఆలయ తలుపులు తెరవనున్నారు. చంద్రగ్రహణం కారణంగా ఎనిమిది గంటల పాటు ఆలయ తలుపులు మూసి ఉంటాయి. ఈ కారణంగా సహస్ర దీపాలంకార సేవ, వికలాంగులు, వయోవృద్ధుల దర్శనాన్ని 28న రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

## నిజం గెలవాలిలో.. తేదేపా సీనియర్ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్





**వెంకటగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు కారణంగా నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో గురువారం తిరుపతిలో జరిగిన నిజం గెలవాలి.కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులతో కలిసి పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ పాల్గొన్నారు. వారితోపాటు వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు సభలో పాల్గొన్నారు.

# నిజాన్ని గెలిపిద్దాం

- ఎన్టీఆర్ నేర్పించిన తెలుగు పౌరుషంతో ప్రభుత్వంపై పోరాడుదాం
- నారా భువనేశ్వరి
- చంద్రబాబు రాసిన లేఖపై ఎంక్వయిరీ వేయడం విడ్డూరం
- ఒక్క ఆధారం కూడా లేకుండా నిజాయితీని నిర్బంధించి
- రాష్ట్రంలో అక్రమ అరెస్టులు, జైలుకు పంపడం తప్ప, ప్రజాస్వామ్యం ఏది?
- వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి
- ఆలోచించి ఓటు వేయండంటూ పిలుపు

**ఆలస్యమైన న్యాయమే గెలుస్తుంది అని నారా భువనేశ్వరి అన్నారు.నాలుగున్నరేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమైనా వచ్చిందా? అని ప్రశ్నించారు నారా భువనేశ్వరి. చంద్రబాబు రాసిన లేఖపై కాదు.అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని అన్నారు. తిరుపతిలో 'నిజం గెలవాలి' సభలో మాట్లాడిన ఆమె ఎండుతున్న పోలాలకు నీళ్లివ్వండి అంటూ కామెంట్స్ చేశారు.నాలుగున్నరేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమైనా వచ్చిందా.. మన బిడ్డలకు ఒక్క ఉద్యోగమైనా అని నారా భువనేశ్వరి ప్రశ్నించారు. వేధించడం, ఇబ్బందులు పెట్టడం గొప్ప అనుకుంటున్నారని మండిపడ్డారు. నిరాహార దీక్షలు చేసిన వారిపై హత్యాయత్నం కేసులు కాదు.ఎండుతున్న పోలాలకు నీళ్లివ్వండిని సూచించారు. ప్రభుత్వ దృష్టి చంద్రబాబు రాసిన లేఖపై కాదని, అభివృద్ధిపై పెట్టాలన్నారు భువనేశ్వరి.'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా రెండో రోజు తిరుపతిలోని అంకుర ఆసుపత్రి పక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో గురువారం ప్రసంగించారు. చంద్రబాబు అరెస్టుతో నలుగురం నాలుగు దిక్కులయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబును నిర్బంధించి 48 రోజులు అయిందని.మనవడు దేవాన్ష్ ను చూడక 48 రోజులు అయిందన్నారు. తిరుపతిని ఎన్టీఆర్ ఎలా అభివృద్ధి చేశారో మీ అందరికీ తెలుసని చెప్పారు. తిరుపతి వెంకటేశ్వరస్వామి సన్నిధిలో నిత్యాన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో పుణ్యక్షేత్రాలను కూడా చంద్రబాబు అభివృద్ధి చేశారని%ా% భక్తి కోసం వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తే ప్రశాంతతో ఉంటారని అభివృద్ధి చేశారని చెప్పారు."2014లో చంద్రబాబు సీఎం అయ్యాక రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక రంగాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అనంతపురం జిల్లాను ఆటోమొబైల్ హబ్ గా మార్చారు. చిత్తూరు జిల్లాను ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్చరింగ్ హబ్ గా తీర్చిదిద్దారు. గతంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమల్లో ఇప్పుడు ఒకటి రెండు తప్ప అన్నీ రాష్ట్రం నుండి వెళ్లిపోయాయి. మన రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్తున్నాయి. మన రాష్ట్ర యువతకు రావాల్సిన ఉద్యోగాలున్నీ పక్క రాష్ట్రాల యువతకు పోతున్నాయి. అమర్ రాజా బ్యాటరీస్ ఈ జిల్లాలో 30 ఏళ్లుగా ఉంది..వాళ్లనూ ఇబ్బందలు పెట్టారు. రూ.9,300 కోట్ల పెట్టుబడిని తెలంగాణలో పెట్టారు..దీంతో అక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించారు. నేను కూడా హెరిటేజ్ నిడిపిస్తున్నా..ఏపీ, తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో హెరిటేజ్ ఉంది. మమ్మల్ని వాళ్లు ఆహ్వానించి పరిశ్రమకు ఏం కావాలో అడుతారు..అన్నీ ఇచ్చి పెట్టుబడుల్లో ముందుకు తీసుకెళ్తారు. ఏనాడూ మమ్మల్ని భయపెట్టలేదు. చంద్రబాబు ఉమ్మడి సీఎంగా ఉన్నప్పుడు హైదరాబాద్ కు ఐఎస్బీ తీసుకొచ్చారు." అని గుర్తు చేశారు భువనేశ్వరి.తిరుపతిలో 'నిజం గెలవాలి' కార్యక్రమంలో నారా భువనేశ్వరి సంచలన కామెంట్స్ చేశారు. తమపై ఎన్ని కేసులైనా పెట్టుకోండి..ఎలాంటి విచారణనైనా చేసుకోండి.. సీఐడీ బెదిరింపులకు భయపడేదే లేదంటూ సీఐడీకే సవాల్ భువనేశ్వరి విసిరారు. జీవితంలో సమస్యలు మామూలేనని అన్న ఆమె త్వరలోనే తమ కుటుంబానికి న్యాయం జరుగుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.**

**తిరుపతి బ్యూరో (ప్రతినిధి ప్రశ్న న్యూస్) :** "తండ్రి ఎన్టీఆర్ నుంచి పౌరుషాన్ని నేర్చుకున్నా.. చంద్రబాబు నుంచి క్రమశిక్షణ, ఓర్పు నేర్చుకున్నాను.. సీఐడీ బెదిరింపులకు భయపడే లేదు.. సీఐడీకి సవాల్ విసురుతున్నా.. మాపై ఎన్ని కేసులైనా పెట్టుకోండి.. ఎలాంటి విచారణనైనా చేసుకోండి" అంటూ తిరుమల వేదికగా సంచలన కామెంట్స్ చేశారు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి. గురువారం నాడు తిరుపతిలో 'నిజం గెలవాలి' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె.. ఊహించని రీతిలో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తిరుమలకు ఎప్పుడూ కుటుంబ సమేతంగా వెళుతుండేవాళ్ళమని.. తొలిసారి తాను ఒక్కదానినే తిరుమలకు వెళ్లానని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితంలో సమస్యలు మామూలేనని అన్న భువనేశ్వరి..త్వరలోనే తమ కుటుంబానికి న్యాయం జరుగుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



-సీఐడీకి సవాల్ విసురుతున్నా..

సిఐడికి సవాల్ విసిరుతున్నా.. మాపై ఎలాంటి విచారణనైనా చేసుకోండి. చంద్రబాబు పడిన కష్టాన్ని రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు. చంద్రబాబు కోసం మహిళలు రోడ్లపైకి వచ్చి పోరాడుతున్నారు. అరెస్టులు చేస్తున్నా మహిళలు భయపడడం లేదు. రాజమండ్రి జైలు నుంచి చంద్రబాబు రాసిన లేఖపై ప్రభుత్వం ఎంక్వయిరీ వేయడం విడ్డూరంగా ఉంది. పనికిమాలిన ఎంక్వయిరీలు ఎందుకు? పిచ్చిపిచ్చి ఆలోచనలు తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న తపన ప్రభుత్వంలో ఏమాత్రం లేదు. జీవితంలో సమస్యలు మామూలే. త్వరలో మా కుటుంబానికి న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉంది." అని విశ్వాసం వ్యక్తం చేశారు భువనేశ్వరి. ఏ కార్యక్రమం మొదలు ఎట్టినా మొదటగా వెంకటేశ్వరస్వామిని గుర్తు తెచ్చుకుంటాం. తిరుమలకు ఎప్పుడూ కుటుంబ సమేతంగా వెళుతుండేవాళ్ళం. మొదటిసారి నేను ఒక్కద ానినే తిరుమలకు వెళ్లాను. చంద్రబాబు జైలుకు వెళ్లి 48 రోజులవుతోంది. తిరుమలలో నిత్యన్నదానాన్ని తీసుకువచ్చింది చంద్రబాబు. రాష్ట్రంలో ఎన్నో పుణ్యక్షేత్రాలను చంద్రబాబు అభివృద్ధి చేశారు. 2014లో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో ఎలక్ట్రానిక్స్ హబ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఉండేది. 2014 నుంచి ఎన్నో పరిశ్రమలను ఏపీకి తీసుకువచ్చారు. వైసిపి అధికారంలోకి వచ్చిందే ఆలస్యం.. చాలా వరకు పరిశ్రమలు ఏపీ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఆంధ్ర రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయి. పారిశ్రామిక వేత్తలను ఏపీలో ఇబ్బం దులకు గురి చేశారు. ఒక విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లిన వ్యక్తి చంద్రబాబు. నాలుగున్నర సంవత్సరాల వైసీపీ ప్రభుత్వంలో ఒక్క పరిశ్రమ అయినా రాష్ట్రానికి వచ్చిందా? ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఆలోచించండి." అని భువనేశ్వరి అన్నారు. తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీలోనే చంద్రబాబు విద్యాభ్యాసం చేశారు. రాజకీయ ఒనమాలు నేర్చుకుంది తిరుపతిలోనే. చంద్ర బాబు అరెస్టుపై తిరుపతిలో ఆందోళన చేసిన జనసేన- టిడిపి నాయకులను అరెస్టు చేయడం దారుణం. ఆంధ్రప్రదేశ్ అంటే అరెస్టులు, కేసులు, జైలుకు పంపించడం తప్ప ప్రజాస్వామ్యం అనేదే లేదు. సీఐడీ బెదిరింపులకు భయప డేది లేదు. సీఐడీకి సవాల్ విసురుతున్నా.. మాపై ఎలాంటి విచారణనైనా చేసుకోండి. క్రమశిక్షణగా ఉండడం.. క్రమశిక్షణ నేర్పించడం చంద్రబాబుకు తెలుసు. రాజమండ్రి జైలుకు ములాఖత్ వెళ్ళినప్పుడు చంద్రబాబు ధైర్యంతో ఉన్నారు. ఎప్పుడు ములాఖత్ కు వెళ్లినా టిడిపి కార్యకర్తలు ఎలా ఉన్నారని అడుగుతున్నారు. నారా లోకేష్ పాదయాత్ర తిరిగి ప్రారంభమవుతుంది. ఎన్నికలు దగ్గర పడుతుండడంతోనే చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేయించారు. ఎన్నికల సమయం సమీపిస్తోంది.. మీ ఓటును ఆలోచించి వేయండి." అని నారా భువనేశ్వరి ప్రజలకు పిలుపునిచ్చారు.






ప్రజాప్రశ్న శుక్రవారం 27 అక్టోబర్ 2023

# సంక్షేమ పథకాల గురించి ప్రజలకు పూర్తిగా వివరించాలి





- సమాచార ప్రచార బోర్డుల ఆవిష్కరణ కార్యక్రమాలు
- నవంబర్ 1 నుండి మార్గ దర్శకాల మేరకు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల కింద సంబంధిత సచివాలయం పరిధిలో డిబిటి, డిబిటి ఏతర పద్దతి ద్వారా లబ్ది పొందిన వారి వివరాలతో, సంక్షేమ పథకాల వారీగా కూడిన సమాచార ప్రచార బోర్డులు సచివాలయాల వద్ద అథితులచే ఆవిష్కరింప చేసి పెద్ద ఎత్తున ప్రజలను, లబ్ధిదారులను కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం చేపట్టిన పథకాలను, వాటి ద్వారా ప్రజలకు చేకూరిన లబ్దిని తెలియ చేయలని కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలోని ఎంపిడిఓ లు, మునిసిపల్ కమీషనర్ లు, గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది తదితర అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలో డిబిటి, డిబిటి ఏతర పద్దతి ద్వారా లబ్ది పొందిన వారి వివరాలతో, సంక్షేమ పథకాల వారీగా కూడిన సమాచార ప్రచార బోర్డుల ఆవిష్కరణ కార్యక్రమాలను నవంబర్ 1 నుండి మార్గ దర్శకాల మేరకు అధికారులు నిర్వహించాలనీ ఎలాంటి చిన్న పొరపాటుకు అలసత్వానికి తావు ఇవ్వరాదని సూచించారు. ప్రభుత్వం డిబిటి, డిబిటి ఏతర, ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలు వెరసి మొత్తం 34 సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలు సంక్షేమ పథకాల వారీగా నవంబర్ 1 నుండి ఒక నెలపాటు వివిధ గ్రామ వార్డు సచివాలయాల వద్ద షెడ్యూల్ మేరకు కార్యాలయాల పనిదినాలలో మధ్యహ్నాం 3 గం. నుండి 4 గం. వరకు నిర్వహించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈఓపిఆర్డి లు, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ అధికారులు కార్యక్రమాల నిర్వహించేలా ఉండాలని సూచించారు. మార్గదర్శకాల మేరకు నెలలోపు వారి మండలంలోని అన్ని సచివాలయాలను కవర్ అయ్యేలా షెడ్యూల్ తయారు చేయాలనీ, ఎక్కడైతే 20 సచివాలయాలకు పైన ఉన్నచో అక్కడ మరికొంత సమయం తీసుకుని కవర్ చేయాలని ఐదు వారాల్లో అన్ని సచివాలయాలు కవర్ అయ్యేలా షెడ్యూల్ తయారు చేసి నవంబర్ 1 నుండి సంబంధిత సచివాలయం వద్ద పకడ్బందీగా నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఆరోగ్య సురక్ష క్యాంపు ఉన్న గ్రామాలు లలో అదే రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించరాదని సూచించారు. కార్యక్రమ నిర్వహణకు ముందు ముందస్తు ప్రణాళిక ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది అని అందులో భాగంగా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు ఒక నోడల్ అధికారిని ప్రతి సచివాలయం కు నామినేట్ డి-9 నాటికి పూర్తి చేయాలని, సదరు నోడల్ అధికారి కార్యక్రమానికి హాజరవుతున్న అతిథుల వివరాలు ఫైనల్ చేసుకొని వారికి సమాచారం తెలియ చేయడం డి-7, వాలంటీర్లకు ఈ కార్యక్రమం పై శిక్షణ డి-5 నాటికి పూర్తిచేయాలని, వాలంటీర్లు వారి పరిధిలోని గృహాలకు వెళ్లి కార్యక్రమ వివరాలు, షెడ్యూల్ తేదీ ప్రజలకు తెలపడం డి-3 నాటికి పూర్తి కావాలని, ప్రచార సమాచార బోర్డుల ను సంబంధిత పంచాయతీ సెక్రటరీ, వార్డ్ అడ్మిన్ సెక్రటరీ ఏర్పాటు, వివరాల అప్డేట్ సరి చూసుకోవడం డి-3 నాటికి పూర్తి కావాలని, అలాగే ప్రజలకు ఈ కార్యక్రమం నిర్వహణ తేదీ మరియు ప్రాంతము వివరాలను వాలంటీర్లు మెసేజ్, వాట్స్ అప్ రూపకంగా డి-2 నాటికి పంపాల్సి ఉంటుందని, సంబంధిత పంచాయతీ సెక్రటరీలు కార్యక్రమ ఏర్పాట్లను డి-1 నాటికి పకడ్బందీగా చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు.కార్యక్రమం నిర్వహన తేదీ నాడు సంబంధిత నోడల్ అధికారి కార్యక్రమం నిర్వహించే ప్రాంతంలో తగినన్ని కుర్చీలు స్టేజి పోడియం, మైక్ తదితర ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూడాలని, అదే రోజు అతిథులచే సంబంధిత సమాచార ప్రచార డిస్ప్లే బోర్డులను ఆవిష్కరించి సచివాలయం నుండి అందిస్తున్న సేవలను ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి వివరించాలని తెలిపారు.కార్యక్రమ నిర్వహణ పూర్తయిన తర్వాత అదే రోజు సంబంధిత నోడల్ అధికారి సంబంధిత కార్యక్రమ ఫోటోలు, వివరాలను పోర్టల్ నందు అప్లోడ్ చేయాలని, వాలంటీర్లు కార్యక్రమం తర్వాత రోజు నుండి పది రోజుల లోపు వారి పరిధిలోని అన్ని గృహాలను శత శాతం కవర్ చేసి ఇప్పటివరకు లబ్ధి పొందిన సంక్షేమ పథకాల వివరాలు తెలుపుతూ ఇంకనూ సంక్షేమ పథకాలను పొందడానికి గల అవకాశాలను, వాటికి అవసరమైన డాక్యుమెంట్లను వారికి వివరించాలని, ఈ కేవైసి పెండింగ్ ఉన్న వాటిని పూర్తిచేయాలని, వాటి అక్నాలెడ్జ్ మెంట్ కు సూచించారు. ఆధార్ లింకేజ్ పెండింగ్ ఉన్న లబ్ధిదారులకు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. సంబంధిత ఎంపీడీవోలు మునిసిపల్ కమిషనర్లు కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లు సక్రమంగా జరుగుతున్నాయా అని పర్యవేక్షించాలని, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. సచివాలయ సిబ్బంది సంక్షేమ పథకాల బోర్డుల ఆవిష్కరణ ఏర్పాట్లు , కార్యక్రమ నిర్వహణ రోజు ఏర్పాట్లు అన్ని సక్రమంగా మార్గదర్శకాల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు నిర్దేశిత సమయం కన్నా ముందే కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ వార్డు సచివాలయం ఇంఛార్జి అధికారిణి సుశీలా దేవి, డిఎల్డీఓ లు ఆదిశేషారెడ్డి, పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటివద్దకే వైద్య సేవలు

- నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామాల్లో ఇంటి వద్దకే వైద్య సేవలు అందుతున్నాయని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. గురువారం నాయుడుపేట మండలంలోని కాపులూరు సచివాలయంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పేదలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులను అందిస్తున్నట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని నెల్లూరు, తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత ఆపరేషన్లు చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మండల తహసిల్దార్ ఎం రాజేంద్ర, ఎంపీడీవో శివప్రసాద్ మెడికల్ ఆఫీసర్ శంకరయ్య, సర్పంచ్ భూదేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెక్కు అందజేస్తున్న భువనేశ్వరి



# శ్రీకాళహస్తిలో విజయవంతంగా మేరా మాటి - మేరా దేశ్



- దేశ ప్రజల ఐక్యత - సమగ్రతలను బలోపేతం చేయడానికే "నా భూమి - నా దేశం" కార్యక్రమం
- కోలా ఆనంద్ కుమార్, అసెంబ్లీ పార్టీ కన్వీనర్

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తి పట్టణంలోని ఎం జి స్ట్రీట్ నందు కలశల ప్రదర్శన నిర్వహించారు. నా మట్టి - నా దేశం కార్యక్రమం కింద దేశం నలుమూలల నుంచి సేకరించిన మట్టితో ఒక 'అమృత వనం' సృష్టించబడుతుందని నా దృఢ విశ్వాసం. 'ఒకే భారతం-శ్రేష్ట భారతం' భావనను ఇది సాకారం చేస్తుందని కోలా ఆనంద్ కుమార్ ఉద్ఘాటించారు. ఈ 'అమృత కలశ యాత్ర'లో మనమంతా పెద్దఎత్తున భాగస్వాములం అవుదాం" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. నా మట్టి-నా దేశం' కార్యక్రమానికి ఢిల్లీ నందు పాల్గొంటున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని బీజేపీ నేతలు పల్లం చెంగల్రాయులు, ఇమ్మిడిశెట్టి మోహన్ రావు, కోట వెంకటేష్, కేతినేని బాలాజీ, తిరువీధుల రాజా నరసింహులు, టి. గోపిలు ఢిల్లీకి వెళ్ళుటకు నిర్వహించారు. అనంతరం వివిధ మండలాల యొక్క కలశలను ర్యాలీగా పట్టణంలో ఊరేగింపు చేసిన అనంతరం ఢిల్లీకి తీసుకొని వెళుతున్న వారికి అన్ని ఏర్పాట్లను శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్ కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా పార్టీ సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి గోపాల్, శ్రీకాళహస్తి రూరల్ మండల అధ్యక్షులు కునాటి నాగరాజు, తొట్టంబేడు అధ్యక్షులు వేడం కృష్ణయ్య, పట్టణ యువమోర్చా అధ్యక్షులు తానికొండ్ల భారత్ నాయుడు, సీనియర్ నాయకులు ధర్మయ్య యాదవ్, కందాటి మునిరాజ, పగడాల ప్రతాప్, గునకల వెంకట సుబ్బయ్య, ఎన్. వి. రమణ, చొక్కాని రవిచంద్ర, ఇమ్మిడిశెట్టి మోహన్, పల్లం చెంగల్రాయులు, రవి అచ్చారి, ఈడూరు సురేష్, టి. రాజా నరసింహులు, సజ్జ హరీష్, వాసు, రమేష్ యాదవ్, చెంచురెడ్డి, గోపి, అబ్దుల్లా, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న శుక్రవారం 27 అక్టోబర్ 2023



# 2024లో వైసీపీ...
# గెలుపు పక్కా

- మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి
- సీఎం జగనన్న అవడం ఖాయం.
- మంత్రిగా ఎమ్మెల్యే సంజీవయ్య రావడం తథ్యం
- వైయస్ జగన్ తోనే సామాజిక సాధికారిత
- సామాజిక విప్లవానికి చిరునామా వైసీపీ ప్రభుత్వం
- చెప్పింది చేసిన ఘనత సీఎం జగనన్నకే సాధ్యం
- అట్టడుగు వర్గాలకు వైసీపీ ప్రభుత్వంలో పెద్దపీట
- సంక్షేమ పథకాలతో ఆర్థిక సాధికారత







**రాష్ట్రానికి సువర్ణ పాలన అందించిన వైఎస్ జగన్మోహన్రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని , మరోసారిసులూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యనిచేసుకుంటేనే రాష్ట్ర భవిష్యత్తు, సులూరుపేట నియోజకవర్గ భవిష్యత్తు బాగుంటుందని మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి అన్నారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసిన ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఒకటో తేదీన తెలవారకముందే ఇంటికి వెళ్లి పింఛన్ ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదన్నారు. 14 సంవత్సరాలు సీఎంగా ఉన్న చంద్రబాబు రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం చేకూర్చలేదని, ఆయనకు మళ్లీ ప్రజలు ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతోపాటు, మరికొన్ని ఇతర పథకాలను కాపీ కొట్టి వాటిని అమలు చేస్తామని చెప్పి ప్రజలను మళ్లీ మోసం చేయడానికి చంద్రబాబు సిద్ధపడుతున్నట్లు ఆరోపించారు.**

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** జగనన్నతోనే సంక్షే మం, అభివృద్ధి సాధ్యమని, 2024 ఎన్నికల్లో కూడా వైసిపి విజయం సాధించి జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే సంజీవయ్య అయితే సంక్షేమం ఇలాగే కొనసాగుతుందని ప్రజలకు చాటి చెప్పాలని మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డిపిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ లో గ్రామ స్వరాజ్యం.జగనన్నతోనే సాధ్యమని యావత్తు ప్రజానీకం నమ్ముతోంది. రాష్ట్రంలో, సూళ్లూరుపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి అని. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థతో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవల్ని తీసుకెళ్లిన ఘనత జగనన్న ప్రభుత్వానిది అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్నోన్ రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా వై నాట్ 175లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచే సామనిపేర్కొన్నారు. వై నీడ్స్ జగన్ ఏపీ, బస్సు యాత్రలను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

## సీఎం జగన్ మోహన్ రెడ్డి కి రాష్ట్ర ప్రజలుమద్దతు

రానున్న ఎన్నికలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి కి ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. వై నాట్ 175 నినాదంతో రానున్న ఎన్నికల్లో వైయస్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం తథ్యం.ఈ ప్రభుత్వంలో జరిగిన మంచిని ప్రజలకు వివరిస్తాం.అందులో జగన్ పాలనకు అనూహ్య స్పందన కనిపించింది. రికార్డు స్థాయిలో మద్దతు వస్తుంది.

**రికార్డు నమోదు :** జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం సరికొత్త రికార్డును నమోదు చేసిందని మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి చెప్పారు. గడప గడపకు వెళ్లి జగనన్న సైన్యం ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నారని చెప్పుకొచ్చారు.

**మా నమ్మకం నువ్వే జగన్అంటూ ప్రజలు :** నమ్మకం నువ్వే జగనన్న అంటూ రాష్ట్ర ప్రజలు ఉన్నారని జగనన్న భవిష్యత్తు అంటూ నినాదాలు చేస్తున్నారని తెలిపారు.జనం సీఎం వైయస్ జగన్ స్టిక్కర్లను వాకిళ్లకు ఇష్టంగాఅతికించుకుంటున్నారని తెలిపారు.

**మిస్డ్ కాల్ తో మద్దతు :** మిస్డ్ కాల్ తో మద్దతు అనూహ్య మద్దతు కనిపించిందని మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి వెల్లడించారు. జగన్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచే వారి నుంచి మిస్డ్ కాల్ కోరుతున్నామని.. స్వచ్ఛందంగా 82960 82960 నంబర్‌కు మిస్ట్ కాల్ ఇచ్చి మద్దతు తెలుపుతున్నారు అని తెలిపారు. చరిత్రపుటల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు, సీఎం వైయస్ జగన్ పట్ల విశ్వాసం, దీవెనలు మెండుగా ఉన్నాయని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు.
-ఇదేదో మొక్కుబడి సర్వే కాదు.

ఇదేదో మొక్కుబడి సర్వే కాదు.జగనన్న సైన్యం ప్రజల వద్దకు వెళ్లి, గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను చెప్పి వాళ్ల మద్దతుతో సర్వే చేస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని వర్గాల నుంచి స్వచ్ఛందంగా మద్దతు వెలువెత్తుతోందని చెప్పారు. మా భవిష్యత్ జగనన్నే, రాష్ట్ర భవిష్యత్ జగనన్నే, మన పిల్లల భవిష్యత్ జగనన్నతోనే సాధ్యమని ఇప్పడానికి ఇంతకన్న పెద్ద ఉదాహరణ ఉండదని పాదర్తి హరినాథ్ రెడ్డి వివరించారు.

**ఫలితాలు సాక్ష్యం :** ఫలితాలు సాక్ష్యం జగన్ మోహన్ రెడ్డి కి నిజమైన అభివృద్ధి చేశారని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు. నాలుగేళ్ల పరిపాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గణాంకాలతో ప్రజలకు వివరిస్తున్నామన్నారు.సంక్షేమ పథకాలు కులాలకు, మతాలకు, ప్రాంతాలకు, చివరకు మా పార్టీకి ఓటు వేయని వారిదగ్గరకు కూడా వెళ్లేందుకు సాహసం చేస్తున్నామంటే ఎంత పారదర్శకతతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామో గమనించాలని కోరారు.

**జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటింటికీ వైద్యం :** జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటింటికీ వైద్యం అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు.బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, దశలవా రీగా వాటిని పరిష్కరించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందని అన్నారు . అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యంతో చారి త్రాత్మక నిర్ణయాలతో ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో దేశంలో ఏ ప్రభుత్వం అంత గొప్పగా ప్రజల ఆరోగ్య సంరక్షణకు కృషి చేసిన దాల లాల్లేవన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబి లకు ప్రజల నుంచి వారీ స్పందన వస్తోందన్నారు. వైద్యశిబిరంలో ఉచితంగా రక్తపరీక్షలు, బీపి, సుగర్, ఆరోగ్య పరీక్షలు చేయడమే కాకుండా, పెద్దపెద్ద వ్యాధులకు ఆరోగ్య శ్రీలో అక్కడే నమోదు చేసి రోగి కోరుకున్న కార్పొరేట్ ఆస్పత్రిలో చేర్చి, ఉచిత వైద్యం అందించనున్నట్లు తెలిపారు. ప్రజల కోసం ఇంతగా కృషి చేస్తున్న జగనిమోహనరెడ్డిని రామన్న సార్వత్రి ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకునే బాధ్యత మన అందరిపైనా ఉందన్నారు.

**సీఎం జగన్ పై జనంలో చెక్కుచెదరని అభిమానం :** సీఎం జగన్ మోహన్ రెడ్డిపై జనంలో చెక్కుచెదరని అభిమానం అలాగే ఉందని.

వైసీపీని ఎదుర్కొనలేకనే ప్రతిపక్షాలు ఏకమవుతున్నాయని, ఇప్పటికీ సీఎం జగన్ పై జనంలో అభిమానం చెక్కుచెదరలేదని అధికార పార్టీ సర్వేల్లో తేలిందని ఆయన అన్నారు.

**రాష్ట్రానికి జగనన్న పాలన అత్యవసరం :** అభివృద్ధి, సంక్షేమాలను జోడుగుర్రాలుగా చేసుకుని పాలిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం రాష్ట్రానికి అత్యవసరమని ఆయన అన్నారు.వలంటీర్లు, సచివాలయ వ్యవస్థతో సీఎం జాతీయస్థాయిలో రోల్ మోడల్గా నిలిచారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 99 శాతం హా మీలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవే ర్చారని ఆయన అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోకు జగన్ కొత్త భాష్యం చెప్పారని ఆయన అన్నారు.

**సంక్షేమమే ఊపిరిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన :** ప్రజా సంక్షేమమే ఊపిరిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి జనరంజక పాల నని అందిస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వాల కన్నా ఎంతో భిన్నంగా పేదప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.. తాను చెప్పిన ప్రతి మాటనీ ఆచరిస్తూ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తొలిరోజు నుంచే నేటివరకూ ఎన్ని సవాళ్లు ఎదురైనా సాహసంతో అధిగమిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరిలో జీవితంపై మనోధైర్యాన్ని పెంచిన జగన్ మోహన్ రెడ్డి మానవత్వం ఉన్న రాజకీయ నాయకుడని అన్నారు. పేదలకు ఎలాంటి పథకాలు. అవసరమో వాటిని మాత్రమే అమలుచేస్తూ రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ ఒక మార్గ నిర్దేశకునిలా నిలుస్తున్నా రని చెప్పారు. రానున్న ఎన్నికల్లో అందిస్థానాల్లో వైసిపి గెలుపొందని మళ్లీ రాష్ట్రానికి సీఎం జగనన్న అవుతారని రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో నడుస్తుందని మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి తెలిపారు.





# 2024లో వైసీపీ ప్రభుత్వానికి సంకెళ్లు తప్పవు






–తేదేపా సీనియర్ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్

ధర్మ పోరాటంలో న్యాయమే గెలుస్తుందని.. రాష్ట్రంలో వైకాపా అరాచక పాలనకుత్వరలోనే తెరపడనుందని తెదేపా సీనియర్ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ పేర్కొ న్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ
వెంకటగిరి మండలం, పారువోలు పంచాయితీ సీసీ కండ్రిగ,అరుంధతివాడ, హరిజనవాడ గ్రామాల్లో గురువారం ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై వివరించారు.చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించిన విషయం గ్రహించిన ప్రజలు వైకా పాకు ఓటుతో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. న్నారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని నారా భువనేశ్వరి నాయకత్వంలో చేపట్టిన 'నిజం గెలవాలి' యాత్ర విజయవంతం కావాలంటూ ఆలయాల్లో నాయకులతో కలిసి గురువారం ప్రత్యేక పూజలు చేశారు.

**వెంకటగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ప్రజలకు మూడుసార్లు ముఖ్యమంత్రిగా సేవలందించిన నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ముమ్మాటికీ రాజకీయ కుట్రేనని తేదేపా సీనియర్ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్అన్నారు. న్యాయస్థానాలపై తనకు అపారమైన నమ్మకం, గౌరవం ఉందన్నారు. కానీ నారా చంద్రబాబు నాయుడుకు వేసిన సంకెళ్లు మాత్రం ముమ్మాటికీ న్యాయానికి సంకెళ్లు గా మారిందన్నారు. ప్రతిపక్షాల పై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును చూస్తే అన్యాయం చట్టంగా మారిందని,చేటు కాలానికి చెడు బుద్ధి అన్నట్లుగా అన్యాయం చట్టం అయితే ప్రజలకు తిరుగుబాటు కర్తవ్యంగా మారుతుందని ప్రభుత్వంపై మండిపడ్డారు. వెంకటగిరి మండలం, పారువోలు పంచాయితీ సీసీ కండ్రిగ,అరుంధతివాడ, హరిజనవాడ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులుడాక్టర్ మస్తాన్ యాదవ్ కుఘన స్వాగతం పలికి శాలవాలతో సత్కరించారు .తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ చేయి చేయి కలుపుదాం – చంద్రన్నకు మద్దతు పలుకుదాం .!అనే కార్యక్రమంలో భాగంగ గురువారం పారువోలు పంచాయతీలో సీసీ కండ్రిగ, అరుంధతివాడ, హరిజనవాడ లో చేయి చేయి కలుపుదాం – చంద్రన్నకు మద్దతు పలుకుదాం.కార్యక్రమం నిర్వహించారు.ముందుగా పారువోలు లో శ్రీరామ మందిరం రాములవారికి, గంగమ్మ తల్లికి,మాతమ్మ తల్లికి, శివాలయంలో పూజలు నిర్వహించారు . ఆయురారోగ్యాలతో ఉండాలని,బాబు ఆరోగ్యం మెరుగుపడాలని,కడిగిన ముత్యంలా త్వరగా విడుదల కావాలని అమ్మవారిని కోరారు.

**నిజం గెలవాలి.. అరాచకం అణగాలి :** నారా భువనేశ్వరి చేపట్టిన "నిజం 'గెలవాలి' బస్సు యాత్ర విజయవంతం కావాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు అరెస్ట్ ని జీర్ణించుకోలేక ఎంతో మంది మృతి చెందారని, బాధిత కుటుంబాలను భువనమ్మ.పరామర్శిస్తారనిచెప్పారు. ఏ నేరం చేయని చంద్రబాబును జైలుకు పంపి తాడేపల్లి ప్యాలెస్ లో జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆరోపించారు.

**వైకాపా ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు :** ప్రజాస్వా మ్యాన్ని విస్మరించి పరిపాలన చేస్తున్న వైకాపా ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. .సీఎం జగన్ పాల నలో జరుగుతున్న అన్యాయాలతో ప్రజలు విసిగిపోయారన్నారు. జైలు నుంచి త్వర లోనే కడిగిన ముత్యంలా చంద్రబాబునా యుడు బయటకు వస్తారన్నారు. చంద్ర బాబు అక్రమ అరెస్టుపై ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెలువెత్తుతున్నాయ న్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన అనంతరం చేపట్టే సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించారు.

**చంద్రబాబు నాయుడు క్షేమంగా ఉండాలని పూజలు :** మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు క్షేమంగా ఉండాలని, అక్రమ కేసుల నుంచి బయటపడాలని తేదేపా సీనియర్ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులతో, ప్రజలతో,కార్యకర్తలతో, కలిసి ఇంటికి ఇంటికి తిరిగి ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరించి,బాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించారు.అలాగే చంద్రబాబు విడుదల చేసిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో గురించి తెలియజేస్తూ రానున్న 2024 వ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేసినారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసే ధ్యేయంగా పనిచేయాలని డాక్టర్ మస్తాన్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమం వెంకటగిరి నియోజకవర్గంలో ఆరు మండలాలు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసి బాబు అక్రమ అరెస్టును ప్రజలందరికీ వివరించునన్నారు.డాక్టర్ మస్తాన్ యాదవ్ డాక్టర్ కావడంతో ప్రజలందరికీ వైద్య సూచనలు తెలిపి వారికి ఆరోగ్యానికి సంబంధించిన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు.



## నిజం గెలవాలి కార్యక్రమంలో పాశం





**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు రిమాండ్ కు నిరసనగా భువనేశ్వరమ్మ చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమంలో తిరుపతిలో జరుగుతున్న భారీ బహిరంగ సభలో రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగపూడి అనిత నియోజకవర్గ మహిలలతో కలసి గూడూరు మాజీ శాసన సభ్యులుపాశిం సునీల్ కుమార్ గురువారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల లీలావతి, మట్టం శ్రావణి రెడ్డి, కార్యదర్శి గుండాల భారతి, సుబ్బమ్మ పాల్గొన్నారు.






# మాదకద్రవ్యాలపై సెబ్ సీఐ. విజయ్ కుమార్ ఉక్కు పాదం

- నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు
- సెబ్ సీఐ విజయ్ కుమార్
- గంజాయి తరలిస్తున్న అరెస్ట్

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నిషేధిత మత్తు పదార్థాలు విక్రయించి తరలించినా కఠిన చర్యలు తప్పవని గూడూరు సెబ్ సిఐ. విజయ్ కుమార్ హెచ్చరించారు. గురువారం గూడూరు పట్టణంలోని మాతకత ద్రవ్యాలు వికరిస్తున్న వ్యక్తి పై మెరుపు దాడులు చేసి వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని గురువారం గూడూరు పట్టణంలోని అరుంధతి వారంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు తీసుకొని అరెస్టు చేశారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంజాయిని ముద్దాయిని మీడియా ముందు ప్రవేశపెట్టి




వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఒరిస్సా ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి వద్ద గంపల మస్తానయ్య అనే వ్యక్తి రెండు కేజీల గంజాయిని కొనుగోలు చేసి కొంత గంజాయిను ఆయన వాడుకునేందుకు ' ఉంచుకొని ఒకటిన్నర కేజీ గంజాయిను గూడూరు అరుంధతి పాలెం ప్రాంతంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా సమాచారం అందుకున్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు అతనిని గంజాయిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు ఈ మేరకు తనపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరుగుతుందని వెల్లడించారు. మారకద్రవ్యాలు ఎవరైనా విక్రయిస్తున్నట్లు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం ఉంటే తప్పనిసరిగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులకు తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ దాడులలో ఎస్ఐ శేషమ్మ, హెడ్ కానిస్టేబుల్ కిరణ్ సింగ్, ఎస్కే గౌస్ బాషా, రాంప్రసాద్,, రమేష్ ఆనంద్ బాబు, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.